చలి గాలులు.. వణుకుతున్న పల్లెలు

వృద్ధులు, పిల్లలు, రోగుల తీవ్ర అవస్థలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

దిత్వా తుపాన్ ప్రభావంతో మండలంలో చలి తీవ్రత అధికమైంది. గత మూడు రోజులుగా మండలంలో చిరుజల్లులు పడడంతో వాతావరణం బాగా చల్లబడింది. రెండు రోజులుగా ఎండ అనేది కానరాకపోవడంతో చలిగాలుల తీవ్రత అధికమైంది. వాతావరణం అంత చల్లబడి చలిగాలులు వీయడంతో ప్రజలు చల్లదనంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు చల్లదనంతో గ్రామీణ ప్రాంత ప్రజల వెన్నులో వణుకు పుడుతుంది. తీవ్ర చలిగాలులతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వృద్ధులు, పిల్లలు, రోగులు చలిగాలులకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తీవ్ర చలిగాలులతో రహదారులపై రాత్రి సమయంలో జన సంచారం బాగా తగ్గింది. ఆర్‌టిసి బస్సుల్లోనూ ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గింది.

సాగునీటిపై సాగదీత..!

నేటికీ జరగని జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం

రబీకి సాగునీటి ప్రణాళికపై రైతుల్లో అయోమయం

ఏలూరు జిల్లాలో లక్ష ఎకరాల వరకూ వరిసాగు

రైతులు దాళ్వాసాగుకు సన్నద్ధమైనా అధికారుల్లో కదలిక కరువు

'పశ్చిమ'లో ఇప్పటికే సాగునీటి సలహా మండలి సమావేశం పూర్తి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రబీ సాగునీటి ప్రణాళికలపై రైతుల్లో అయోమయం నెలకొంది. సాగునీరు ఏ విధంగా అందిస్తారు.. ఎన్ని టిఎంసిల నీరు అందుబాటులో ఉంది. వంతులవారీ విధానం ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాలేవీ రైతులకు తెలియని పరిస్థితి ఉంది. నవంబర్‌లో జరగాల్సిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లాలో ఇప్పటికీ జరగని పరిస్థితి ఉంది. ఒకసారి తేదీ ప్రకటించి రద్దు చేసిన అధికారులు, తిరిగి ఎప్పుడు నిర్వహిస్తారో స్పష్టత ఇవ్వని పరిస్థితి ఉంది. ఏలూరు జిల్లావ్యాప్తంగా రబీలో లక్ష ఎకరాల వరకూ వరిసాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. పశ్చిమలో రెండు లక్షల ఎకరాలకుపైగా రబీలో వరి సాగు సాగనుంది. ప్రతియేటా రబీ సాగుకు ముందు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి సరఫరాపై నిర్ణయం తీసుకుంటారు. గోదావరిలో నీటి లభ్యత ఎంత.. ఏవిధంగా సాగునీరు సరఫరా చేయాలి, అడ్డుకట్టలు వంటివి ఎక్కడ నిర్మించాలి, షట్టర్లు దెబ్బతింటే బాగుచేయడం, అత్యవసరంగా కాలువల పూడికతీత పనులు వంటివాటిపై చర్చించి నిర్ణయం తీసుకునేవారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటికే జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించి ప్రణాళికలు రూపొందించుకోగా.. ఏలూరు జిల్లాలో మాత్రం అటువంటి పరిస్థితి లేకుండా పోయింది. నవంబర్ 28న సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించి, ఆ వెంటనే రద్దు చేశారు. ఖరీఫ్ మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గోదావరి నీటి ఆధారంగా వరిసాగు ఎక్కువగా సాగే ఉంగుటూరు, నిడమర్రు వంటి మండలాల్లో దాదాపు మాసూళ్లు పూర్తయ్యాయి. భీమడోలు, ఏలూరు వంటి మండలాల్లోనూ ఖరీఫ్ మాసూళ్లు మరో వారం రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. దీంతో రబీ నారుమడులు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. సాగునీటి సరఫరాపై మాత్రం అధికారులు స్పష్టత ఇవ్వని పరిస్థితి ఉంది. ఏలూరు జిల్లాలోని అధికారులు అన్నింటిలోనూ వెనుకంజలో ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, కర్రనాచు వంటివి వెంటనే తొలగించాల్సి ఉంది. సాగునీటి సలహా మండలి సమావేశం జరిగితే ప్రజాప్రతినిధులు సమస్యలను లేవనెత్తే అవకాశం ఉంటుంది. 2026 ఏప్రిల్ 15వ తేదీ నాటికి రబీ సాగు పూర్తయ్యేలా పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల అధికారులు ప్రణాళికలు రూపొందించగా, జిల్లాలో మాత్రం ఎటువంటి స్పష్టత లేకుండాపోయింది. తమ్మిలేరు, కొవ్వాడ, ఎర్రకాలువ జలాశయాల కింద దాళ్వాసాగుపైనా సరైన స్పష్టత లేని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు వెంటనే రబీ సాగుకు సాగునీటి పంపిణీపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

కొల్లేరు సాగుపై మూడు ముక్కలాట

ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు, భీమడోలు, ఏలూరు మండలాల్లో కొల్లేరును ఆనుకుని ఉన్న అన్‌సర్వే భూముల్లో సాగుపై అధికారులు మూడు ముక్కలాట ఆడుతున్న పరిస్థితి ఉంది. ఒకపక్క అటవీశాఖ అధికారులు భూముల్లోకి వెళ్లకుండా రైతులను అడ్డుకోగా, మరో పక్క ప్రజాప్రతినిధులు మీకు న్యాయం చేస్తామని చెబుతున్నారు. వందల ఏళ్ల నుంచి వరిసాగు చేసుకుంటున్న భూముల్లోకి వెళ్లకుండా అటవీశాఖ అధికారులు ఇప్పుడు ఎందుకు అడ్డుకుంటున్నారో రైతులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. డిసెంబర్ ఒకటో తేదీన ఉంగుటూరు మండలంలో పర్యటించిన సిఎం చంద్రబాబు కొల్లేరు రైతులకు న్యాయం చేస్తామని ప్రకటించారు. కొల్లేరును ఆనుకుని ఉన్న అన్‌సర్వే భూముల్లో వరిసాగుపై అధికారులు రైతులకు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. లేకపోతే నారుమడులు ఆలస్యమయ్యే పరిస్థితి ఏర్పడనుంది. కొల్లేరు రైతులు నారుమడులు వేసేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - పెదపాడు

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చులతో అధిక దిగుబడి సాధనే లక్ష్యంగా అవగాహన కల్పించేందుకు రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. ఆమె అప్పనవీడులో 'రైతన్నా మీకోసం' వర్క్‌షాప్‌లో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పనవీడు రైతుసేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మరింత విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పొలం పిలుస్తోంది, పొలంబడి కార్యక్రమాలు నిర్వహించి సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించడమేకాక 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రెండు విడతలలో లక్షా 60 వేల 968 మంది రైతులకు రూ.213.31 కోట్లు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. జిల్లాలో 60 డ్రోన్లను రైతులకు అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌భాషా, తహశీల్దార్ కృష్ణజ్యోతి, ఎడిఎ అనిల కుమారి, ఎఒ షేక్ ఇమామిఖాసిమ్, ఏరువాక కేంద్రం ఏలూరు శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు, పెదపాడు మండల నాయకులు రవి, గుప్తా అనిల్, వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

జాయింట్ కలెక్టర్ అభిషేక్‌గౌడ్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వికలాంగుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌గౌడ తెలిపారు. బుధవారం విభిన్న ప్రతిభావతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని గోదావరి సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రామ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వికలాంగుల అసోసియేషన్లు, సంఘాల నాయకులు మాట్లాడుతూ రేషన్ షాపుల్లో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలనే నిబంధన ఉన్నప్పటికీ ఎక్కడా అమలు కావడం లేదన్నారు. చాలామందికి ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు కావడం లేదని తెలిపారు. చాలాప్రభుత్వ శాఖలు బ్యాక్ లాగ్ పోస్టులు చూపించడం లేదని, చాలా కాలం నుండి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నామని, డిసెంబర్ నెలాఖరులోగా బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి మార్చిలోగా నియామకాలు చేపట్టాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పోస్టుల్లోనూ ఐదు శాతం రిజర్వేషన్ తమకు అమలు చేయాలని, బ్రెయిలీ లిపిలో పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి అన్ని చర్యలు తీసుకుంటామని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వికలాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం వివిధ అసోసియేషన్లకు సంఘాలకు చెందిన వికలాంగులను సన్మానించారు. జాయింట్ కలెక్టర్ విభిన్నప్రతిభావంతులచే కేక్ కట్ చేయించి వారికి తినిపించారు. అనంతరం అంతర్జాతీయ విభిన్నప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. డిఇఒ ఎం.వెంకటలక్ష్మమ్మ, సెట్‌వెల్ సిఇఒ ప్రభాకర్‌రావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్‌ఎ.అజీజ్, వివిధ సంఘాల నాయకులు రాధారాణి, సారధి, జయరాజు, సుభాషిని పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న జెసి అభిషేక్‌గౌడ

10వ రోజుకు ఆర్‌టిసి ఉద్యోగుల దీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆర్‌టిసి ఏలూరు డిపో పరిధిలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో నాలుగు సంవత్సరాలుగా జరిగిన రూ.82 లక్షలు కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు అన్నారు. పెట్రోల్ బంక్ అవినీతి విషయంలో యాజమాన్య వైఖరికి నిరసనగా దిగువస్థాయి ఉద్యోగులపై చర్యలను ఖండిస్తూ ఏలూరు డిపో వద్ద ఆర్‌టిసి కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం పదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 2021లో బంకు ఏర్పాటు చేసిన నాటి నుంచి పెట్రోలు అమ్మకాలలో అవకతవకలు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారని, అలాగైతే అప్పటి నుంచి ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు పని చేసిన డిపో మేనేజర్లను, జిల్లా రవాణా సంస్థ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. చేయని తప్పునకు డబ్బులు చెల్లించే స్తోమత తమకు లేదని చెప్పిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసి, మిగిలిన వారిపై చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. అవకతవకలపై పోలీసు కేసు పెట్టినప్పటికి విచారణపై కదలిక లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం సరైన విచారణ చేసి దోషులను శిక్షించి అక్రమంగా సస్పెండ్ చేసిన నలుగురు ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 10వ రోజు దీక్షలో కెఎంఆర్.కుమార్, దాసు, ప్రసాద్, సుభాని, నాగమణి, వైజె.కుమార్, జె.భాస్కర్, ఎ.గాయత్రి కూర్చున్నారు.



దీక్షల్లో ఆర్‌టిసి ఉద్యోగులు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఎంతో అవసరమని, ప్రతిఒక్క వైద్యుడు, తమ సేవలను ప్రజలకు వినియోగించాలని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. చింతలపూడి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద నూతనంగా వచ్చిన వైద్యులతో ఆయన బుధవారం ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ చింతలపూడి ఏరియా హాస్పిటల్‌లో పని చేసే వైద్యులకు ఓపిక అవసరమని, ఇక్కడ ప్రజలు బాగా పనిచేస్తే అభిమానిస్తారని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కోరారు. వచ్చే ఆరు నెలలో ప్రభుత్వ ఆసుపత్రిలో మార్పు కనిపించాలని, ప్రజలు వైద్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేయాలని అన్నారు. వైద్యులకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు చెప్పాలని సూచించారు. వంద పడకల హాస్పిటల్ పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే వరకు కృషి కొనసాగుతూనే ఉంటుందన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి వంద పడకల హాస్పిటల్ పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. అనంతరం డిసిహెచ్ఎస్ సతీష్ పాల్ మాట్లాడుతూ చింతలపూడి ఆస్పత్రికి వైద్యులందరూ అందుబాటులోకి వచ్చారని, ఇది ఎంఎల్‌ఎ కృషి ఫలితమేనని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ నారాయణరావు, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ దేవ, భారతి, డాక్టర్ రసూల్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. రైతులు వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహనా సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించే పంటలను వేయాలని సూచించారు. మండల పరిధిలోని నెక్కలం గొల్లగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన పకృతి వ్యవసాయ శాఖ పలు రకాలైన కూరగాయలుతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వ్యవసాయాన్ని తుంగలో తొక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రోటోవేటర్లు, డ్రోన్లు వంటి వ్యవసాయ పరికరాలను, బిందు, తుంపర్ల సేద్యం వంటి వాటిని 50 శాతం, 90 శాతం రాయితీలతో ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ, ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. గత 18 నెలల కాలంలో సుమారు రూ.200 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రానున్న కాలంలో చింతలపూడి కాలువ పనులను పూర్తిచేసి సస్యశ్యామలంగా తీర్చిద్దినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే బహుళజాతి కంపెనీలు రూ.తొమ్మిది లక్షల కోట్లు పెట్టబడులు పెట్టాయని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అనంతరం విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం సందర్భంగా పలువురు విభిన్న ప్రతిభావంతులను శాలువాలతో సత్కరించి వారికి పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, వ్యవసాయశాఖ సంయుక్త సం చాలకులు ఎస్‌కె.అబీబ్‌భాషా, తహశీల్దార్ పిఎస్‌వి.ప్రసాద్, టిడిపి మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వేణు, కె.సాంబశివరావు, రఘు, వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున మంత్రి పార్థసారధి

ఉపాధి హామీ ఉసురు తీస్తున్న ప్రభుత్వాలు

వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిర్వీర్యం చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఏలూరు అన్నే భవనంలో టి.ముత్యాలమ్మ అధ్య క్షతన జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.రామకష్ణ మాట్లాడుతూ కొంతమంది జాబుకార్డులు తీసుకుని ఉపాధి పనులకు రావడం లేదని, ఏడాదిలో పది రోజులకు మించి పనిచేయని వారిని, రాజకీయ కారణాలతో సుమారు వేలాది మంది ఉపాధి కూలీల కార్డులను తొలగించారన్నారు. తద్వారా జిల్లాలో లక్షల మంది గ్రామీణ పేదలు పని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పేదలకు రావాల్సిన నిధులు కోత పడతాయని తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతంలో పనుల్లేక మరింత వలసలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని మరింత నిర్వీర్యం చేయడానికి రెండు పూటల పని, ఫేస్ యాప్, నాలుగు గంటలకు ఒకసారి మస్టర్ వేయాలని కొత్త నిబంధన విధించిందన్నారు. ప్పటికే గత జూన్ నెలలో చేసిన పనులకు వేతన బకాయిలు ఉన్నాయన్నారు. కొత్త విధానాలు విరమించుకోకపోతే ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం సీనియర్ నాయకులు ఎస్.కోటేశ్వరరావు, వెంకటేష్, వెంకట్రావు, దుర్గ, మాధవ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాస జిల్లా కార్యదిర్శ రామకృష్ణ

స్థానికంగానే ఫిట్‌నెస్ రెన్యువల్ చేయాలి

ఆర్‌టిఒకు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లా పరిధిలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాల్లోనే వాహనాలకు ఫిట్‌నెస్ రెన్యువల్ చేయాలని జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సిహెచ్.అమర్‌కుమార్, జె.గోపి, సిహెచ్.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఆర్‌టిఒ శేఖర్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జె.గోపి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని వాహనాలు ఫిట్‌నెస్ రెన్యువల్ చేసుకునేందుకు ఇతర ప్రాంతాల్లోని ఎటిఎస్ సెంటర్లకు వెళ్లాలని రవాణా శాఖ ప్రకటించడం సరి కాదన్నారు. వాహనదారులు వంద నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇతర ప్రాంతాల ఎటిఎస్ సెంటర్లకు వెళ్లడం వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఆటో రిక్షాలకు పర్మిట్ గరిష్టంగా 60 కిలోమీటర్ల పరిధి ఉంటుందని, ఇతర ప్రాంతాలకు ఆటో డ్రైవర్లు వెళ్లి ఫిట్‌నెస్ రెన్యువల్ చేసుకోవడం అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు. గతంలో మాదిరిగా ఏలూరు జిల్లా పరిధిలోని ఆర్‌టిఒ కార్యాలయాలలో వాహనాలకు ఫిటెనెస్ రెన్యువల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్ల కాలపరిమితి దాటిన వాహనాలకు ఫిట్‌నెస్ ఛార్జీలను పది రెట్లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. జిఒ-21 రద్దు చేస్తామని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ హామీ నేటికీ నెరవేరలేదన్నారు. ఆర్‌టిఒ శేఖర్ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.



వినతిపత్రం అందిస్తున్న నేతలు

యథావిధిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలి

నూజివీడు టౌన్ : పట్టణంలోని ప్రాంతీయ రవాణా కార్యాలయంలో యధావిధిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు అధికారులే జారీ చేయాలని సిఐటియు నేత జి.రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు నూజివీడు పట్టణంలోని ప్రాంతీయ రవాణా అధికారికి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లను రద్దు చేయాలని, పదేళ్ల కాల పరిమితి ఉన్న వాహనాలకు ఫిట్‌నెస్ ఛార్జీలు పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏలూరుకు సమీపంలోనే అంటూ వంద నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న కేంద్రాలకు వెళ్లి ఫిట్‌నెస్ రెన్యువల్ చేసుకోవాలని చెప్పడం దారుణమన్నారు. పూర్వపు విధానం అమలు చేసే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో అండ్ ట్రాలీ యూనియన్ (సిఐటియు) కార్మిక నాయకులు కుమార్, సంసోన్, బెనర్జీ, ధర్మారావు, జ్యోతి బెనర్జీ, ధర్మారావు, జోజి, పండు, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి

నాణ్యమైన గోనె సంచులు అందించాలి

రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - పెదవేగి

మొంథా తుపాను వల్ల ధాన్యం దిగుబడి తగ్గి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, నాణ్యమైన గోనె సంచులు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. బుధవారం మండలంలోని ముండూరు, వేగివాడ గ్రామాల్లో పర్యటించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సమస్యలను రైతులను, కౌలురైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మొంథా తుపాన్ వల్ల ధాన్యం దిగుబడులు తగ్గి రైతులు, కౌలురైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు పది నుండి 15 బస్తాలకుపైగా దిగుబడి తగ్గిందని చెప్పారు. ధాన్యం పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, తగ్గిన దిగుబడి మేరకు పంటల బీమా పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన గోనె సంచులు అందించాలని కోరారు. చినిగిన సంచులు ఇవ్వడం వల్ల అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించడం బాగానే ఉన్నా దిగుబడులు తగ్గిపోవడం వల్ల అన్నదాతలు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తేమశాతం వంటి నిబంధనలు సడలించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేగుంట రామకృష్ణ, తిప్పాపట్ల పురుషోత్తం, చొదిమెళ్ల ఏసురాజు, భీమడోలు మహాలక్ష్మడు, చొదిమెళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం పరిశీలిస్తున్న నేతలు, రైతులు

మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, గతంలో జరిగిన సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని కోరుతూ బుధవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రతినిధి బృందం ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.జాన్‌బాబు, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వైఎస్.కనకారావు, మంచెల్ల ఇసాక్, నాయకులు పంపన రవికుమార్ మాట్లాడుతూ సమ్మె కాలపు డిమాండ్లతో కూడిన 12వ పిఆర్‌సిలో భాగంగా మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలని, ఇంజినీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికుల సమ్మె కాలానికి సమ్మె కాలపు జీతాలను ఇస్తామని ముఖ్యమంత్రి అంగీకరించారని గుర్తు చేశారు. దీనికి సంబంధించి జిఒ జారీ చేయాలని, 2023, 2024లో 17 రోజులు జరిగిన సమ్మె సందర్భంగా ఆప్కాస్ ద్వారా రిటైరైన కార్మికులకు బెనిఫిట్స్ 10 సంవత్సరాల సర్వీసు ఉంటే రూ.75 వేలు చెల్లించాలని, ఎక్స్‌గ్రేషియా ఐదు లక్షల నుండి ఏడు లక్షలకు పెంచాలని, దహన సంస్కారాలకు రూ.15 వేలు ఇవ్వాలని, పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులకు తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పర్మిట్ కార్మికులకు డిఎ బకాలు చెల్లించాలని, గత 20, 25 సంవత్సరాల నుండి సర్వీస్ ఉన్నవారికి రూ.13 వేల నుండి రూ.21 వేలకు జీతం చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు ప్రతినెలా జీతం చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్‌ఐ నిధులు సకాలంలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చెత్త తరలించే వాహనాల డ్రైవర్లకు ఇస్తున్న విధంగా జిఒ నెం.36 ప్రకారం రూ.24,500 చెల్లించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మికుల వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, పట్టణ విస్తరణ మేరకు కార్మికుల సంఖ్యను పెంచి పనిచేస్తున్న వారిపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ల్యాబ్ టెక్నీషియన్లు ఉత్తమ సేవలందించాలి

డిఎంహెచ్‌ఒ పిజె అమృతం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ల్యాబ్ టెక్నీషియన్లు రోగుల పట్ల ప్రేమతో, మర్యాదతో వ్యవహరించాలని, సమయానికి విధులకు హాజరై ఉత్తమ సేవలు అందించాలని, ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర చాలా కీలకమని వారు చేసే పరీక్షల ద్వారా రోగి ఏ వ్యాధితో బాధపడుతున్నాడో గుర్తించగలమని డిఎంహెచ్‌ఒ డాక్టర్ పిజె అమృతం సూచించారు. స్థానిక జిల్లా వైద్యారోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ల్యాబ్ టెక్నీషియన్లతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ల్యాబ్ టెక్నీషియన్లు అంకితభావంతో పనిచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రోగులకు ఉత్తమ సేవలందించాలని సూచించారు. బోద కాలు వ్యాధి నివారణ నిమిత్తం రాత్రిపూట రక్త పరీక్షలు నిర్వహించాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్క్రాబ్, టైఫస్ వ్యాధి లేదని, ఎవరైనా దురద, దద్దుర్లు, జ్వరం ఇతర సమస్యలతో బాధపడుతుంటే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

ఇలాగైతే ఎలా సార్..!

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల సంరక్షణ గాలికొదిలేసి స్థానిక రెగ్యులర్ ఎంఇఒ-2 తెలియచెప్పిన సహా పార్టీ అంశాలకే ప్రాధాన్యత ఇస్తుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. విద్యార్థులకు సహాయం అందించే విషయం ఎవరూ కదనడం. సహాయం పేరుతో విద్యార్థులను పాఠశాలలో వదిలేసి, బయట వారికి అప్పగించి రావటం ఇక్కడ కొంతకాలం ఉపాధ్యాయులకు పరిపాటిగా మారింది. ఐదీవల కార్తీక మాసంలో వన సమారాధన పేరుతో పాఠశాలలకు కూడా డుమ్మా కొట్టి పక్క పాఠశాలలకు వెళ్లి మరీ గంటల తరబడి కాలక్షేపం చేయటం అదీ కూడా ఎంఇఒ సమక్షంలోనే జరగటం గమనించాల్సిన విషయం. ఈ మధ్యకాలంలో ఆటల పోటీల పేరుతో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు సిఆర్ఎంటిలు, ఇతరులకు కూడా పాఠశాల విద్యార్థులను అప్పగించి వెళ్తున్నారు. ఇందులో ఆటల్లో పాల్గొనకుండా ఖాళీగా కూర్చొన్నవారే అత్యధికం కావటం విశేషం. బుధవారం జరిగిన వికలాంగుల దినోత్సవంలో కూడా విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు చేయడం అదే మండిలే. అయితే ఆ పేరుతో పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేకుండా విద్యార్థులను వదిలేయటంతో వారిని ఎవరు పట్టించుకోవడం లేదు. ఆయా సందర్భంలో పిల్లలకు ఏమైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో పిల్లలను పాఠశాలలో వదిలేసే ఇటువంటి కార్యక్రమాలకు హాజరయ్యే ఉపాధ్యాయులపై విద్యాశాఖాధికారులు దృష్టి సారించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

భోజనం వడ్డిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు టి.నరసాపురం విద్యార్థులు

ప్రజాశక్తి - టి.నరసాపురం

జాతీయ స్థాయి క్రికెట్, రగ్బీ పోటీలకు టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.వి.ఎల్.స్వామి తెలిపారు. స్థానిక పాఠశాలలో క్రికెట్, రగ్బీ పోటీల్లో విజేతలకు అభినందన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నవంబర్ 29, 30 డిసెంబర్ ఒకటో తేదీల్లో కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ క్రికెట్ అండర్-14 విభాగంలో కాసాని సాయి దీపక్, బి.పవన్, రగ్బీ అండర్-17 విభాగంలో ఎం.దయాకర్ ఉత్తమ ప్రతిభ కనబర్చి త్వరలో జమ్మూకాశ్మీర్, ఒడిశా రాష్ట్రాల్లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన పీడీ ఆదపా రామకృష్ణను ఎస్ఎంసి ఎం.జయబాబుతో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఎం.లక్ష్మణరావు, కెవి.నారాయణ, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్ను విశ్రాంత ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు అమ్ముల సుధాకర్, ఆయన సతీమణి రాజేశ్వరి జ్ఞాపకార్థం మండల పరిధిలోని చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మాస్టార్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో 70 నుంచి 80 శాతం వరకు ఈ మెటీరియల్ నుంచి ప్రశ్నలు వస్తాయన్నారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముసునూరు మండలంలోని ప్రధాన కార్యదర్శి జి.పద్మకిషోర్, జి.రాంబాబు, సహాధ్యక్షులు పుల్లయ్య, కోశాధికారి నారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు జ్యోతి ప్రకాష్, యోగిత విండ్ర్య, సూరికు శ్రీదేవి, కార్యదర్శి వెంకన్నబాబు, మండల ఆడిటర్ వరప్రసాద్, అబ్రహం, పాఠశాల హెచ్ఎం అల్లాబక్షు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్తో విద్యార్థులు

మోడల్ టెస్ట్ పేపర్లు అందజేత

ప్రజాశక్తి - మండవల్లి

మోడల్ టెస్ట్ పేపర్లను వినియోగించుకుంటే పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించవచ్చని ఎంఇఒలు ఎం.సురేష్, ఎస్.రత్నసునాదం స్పష్టం చేశారు. మండలంలోని అయ్యవారి రుద్రవరం, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిరిగిరి పిచ్చోడు రూ.పది వేల ఆర్థిక సాయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ముద్రించిన మోడల్ టెస్ట్ పేపర్లను వారి చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా చేసుకుని సొంత నిధులు వెచ్చించి గత రెండేళ్లుగా మోడల్ పేపర్లను తయారు చేయించి అందిస్తున్న హెచ్ఎం సిరిగిరి పిచ్చోడిని ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ సుశాంతి, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆనంద్కుమార్, అధ్యక్షులు వై.రాజేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్లతో విద్యార్థులు

పి-4 కుటుంబం దత్తత

ప్రజాశక్తి - ఉంగుటూరు

పి-4లో భాగంగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులు తమ సేవా నిరతిని చూపిస్తున్నారు. నల్లమాడులో సోమవారం సిఎం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మార్గదర్శకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మనోజ్ సొంకర్ దంపతులు (ఈయనది బీహార్) పలువురు బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు సిఎంకు హామీ ఇచ్చారు. అందులో భాగంగా బుధవారం రామచంద్రపురంలో శ్రీరాముల వెంకటలక్ష్మికి ఆర్థిక సాయం, నల్లమాడులో శాఖమూరి వెంకటేష్మణి కుటుంబాన్ని ఆదుకుంటూ నిత్యావసర సరకులు అందించి ఆమె పిల్లల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, దుస్తులకు సాయం అందిస్తామన్నారు. మనోజ్ సొంకర్కు చెందిన పలు పరిశ్రమల్లో ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

శ్రీవారికి రూ.3.12 కోట్లు ఆదాయం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ హుండీలు బుధవారం ఉదయం ప్రమోద మండపంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కించారు. ఈ హుండీల లెక్కింపు ద్వారా స్వామి వారికి గడిచిన 29 రోజులకు రూ.3,12,30,225 ఆదాయం వచ్చింది. అలాగే యాత్రికుల కానుకల రూపేణ 392 గ్రాముల బంగారం, ఐదు కేజీల 659 గ్రాముల వెండి, పాత రూ.500 (నాలుగు నోట్లు), రూ.2000 (12 నోట్లు) పలు దేశాల విదేశీ కరెన్సీ లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్వివిఎస్ఎన్.మూర్తి తెలిపారు.

బోద వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - టి.నరసాపురం

బోద వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్వి.ప్రసాద్ తెలిపారు. మండలంలోని టి.నరసాపురం, గండిగూడెం, బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బోద వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షల నమూనాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎంహెచ్ఒ ఆదేశాల మేరకు సబ్ యూనిట్ పరిధిలో మండలానికి రెండు చొప్పున రక్త పరీక్షల నమూనాలను తీస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ చౌర్యంపై కేసు

ప్రజాశక్తి - చింతలపూడి

అక్రమంగా విద్యుత్ను ఉపయోగిస్తున్నవారిపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు కేసులు నమోదు చేసినట్లు జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. చింతలపూడి సబ్ డివిజన్ పరిధిలో పలుచోట్ల విద్యుత్ను వాడుకుంటున్నవారిపై మూడు కేసులు నమోదు చేసి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

దేశంలోని కార్మిక చట్టాలను మార్పు చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా సవరణ చేయడం కార్మికుల పొట్ట కొట్టడమే అవుతుందని సిపిఎం నాయకులు సిరిబత్తుల సీతారామయ్య బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో ఒక్క శాతం కూడా ఓటింగ్ లేని బిజెపి నాయకులు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, చౌక దుకాణాల్లో మోడీ ఫొటోలు పెట్టాలనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ప్రత్యేక హోదా ఇవ్వడంలో ప్రధాని ఆంధ్ర ప్రజలను మోసగించారని పేర్కొన్నారు. మోడీ ఫొటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టడం గురించి కాకుండా యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి యథావిధిగా కార్మిక చట్టాలను అమలు చేయాలని పేర్కొన్నారు.

కరుణకుమారికి శాప్ డైరెక్టర్ జగదీశ్వరి సత్కారం

ప్రజాశక్తి - పోలవరం

ఇటీవల నిర్వహించిన మొట్టమొదటి మహిళా ప్రపంచ బ్లైండ్ క్రికెట్ కప్లో భారత మహిళా జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి రాష్ట్ర గర్వకారణంగా నిలిచిన మన తెలుగు కిరణం, ఆదివాసీ బిడ్డ కరుణకుమారికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కరుణకుమారిని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కరుణ ప్రత్యేకంగా సన్మానించి, ఆమె ప్రతిభాభివృద్ధి కోసం రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ ఒక ఆదివాసీ బిడ్డ ప్రపంచ వేదికపై భారత్ విజయంలో కీలక పాత్ర పోషించడం గర్వకారణమన్నారు. కరుణ కుమారి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న ప్రతిఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

క్రీడాదుస్తులు అందుకున్న విద్యార్థులు

క్రీడా దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - మండవల్లి

కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాసరావు పుట్టినరోజు పురస్కరించుకుని లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం క్రీడా దుస్తులను, వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండలాధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు (కొండ) మాట్లాడుతూ డాక్టర్ కామినేని శ్రీనివాస్ కైకలూరు ఎంఎల్ఎగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బోయిడి సురేష్, గూడవల్లి కోటేశ్వరరావు, మాణిక్యాలరావు పాల్గొన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - ముసునూరు

పాఠశాలలో అపరిశుభ్రత వాతావరణం ఉండకూడదని నూజివీడు డివిజనల్ డిప్యూటీ విద్యాశాఖాధికారి పిఎస్.సుధాకర్ అన్నారు. మండల కేంద్రమైన ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు గంగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిశీలిస్తూ పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఉండరాదని, అ పరశుభ్రంగా ఉండరాదని హెచ్చరించారు. రికార్డులు పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూటికి నూరు శాతం విజయం సాధించాలని చెప్పారు.

రోడ్ల పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - ఏలూరు

చింతలపూడి మండలం శెట్టివారిగూడెం, నామవరం, పట్టాయిగూడెం మీదుగా సీతానగరం వరకు నిధులు మంజూరైనా రోడ్ల పనుల జాప్యం జరుగుతుందని, ఆగిపోయిన పనులు వెంటనే చేపట్టాలని వెంకటాపురం మాజీ సర్పంచి ఆది సత్యనారాయణ కోరారు. ఈ మేరకు ఈ సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్ మొదలుపెట్టిన పనులు వెంటనే ఆగిపోయాయని ఎంపీకి వివరించారు. దీంతో స్పందించిన ఎంపీ ఎస్ఇతో మాట్లాడగా వారం రోజుల్లో పనులు మొదలుపెడతామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - చింతలపూడి

ఈ నెల నాలుగో తేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. చింతలపూడి సబ్స్టేషన్లోని నాగిరెడ్డిగూడెం ఫీడర్ పరిధిలోని బట్టువారిగూడెం, సుప్రీంపేట ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

ఎప్పుడు కూలుతుందోనని భయాందోళన

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మండలంలోని లక్కవరం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల పూర్తిగా కూలిపోయే స్థితికి చేరినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైకప్పు పలుచోట్ల కూలిపోయి, చెక్క దిమ్మెలు చెదిరిపోయి, గోడలు పగిలిపోయిన ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో పశువులతో వచ్చే రైతులు, విధులు నిర్వహించే సిబ్బంది ప్రాణభయంతో పని చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. వెంటనే కొత్త భవన నిర్మాణానికి ఆమోదం తెలుపాలని, పనులు ప్రారంభించాలని సిబ్బంది, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. భవనం స్థితి అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్కుమార్ దీనిపై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల

ప్రకృతి వ్యవసాయమే లాభసాటి

ఉంగుటూరు ఎంఎల్ఎ ధర్మరాజు

ప్రజాశక్తి - భీమడోలు

వాతావరణ మార్పులను తట్టుకునే విధంగా పకృతి వ్యవసాయాన్ని కొనసాగించడం లాభసాటి అని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గత నెల 29వ తేదీ వరకు వ్యవసాయ, దాని అనుబంధ శాఖలు, రెవెన్యూ శాఖ ప్రతి రైతును కలిసి వారి అభిప్రాయాలను సేకరించి ఈ నెల మూడో తేదీన రైతు సేవా కేంద్రం వద్ద గ్రామ వ్యవసాయ కార్యచరణ ప్రణాళిక తయారు చేసేందుకు రైతన్న మీకోసం కార్యశాలను నిర్వహించారు. రబీ సాగును లాభసాటిగా తీర్చిదిద్దేందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండుగొలను రైతు సేవ కేంద్రం మొత్తం బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ శాఖ తరపున రాయితీపై మంజూరైన డ్రోన్ పరికరాలు, మేలైన విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండుగొలను సొసైటీ అధ్యక్షులు సిరిగొచ్చిన కొండబాబు, సిరిబత్తిన కొండబాబు, భీమడోలు మార్కెట్ కమిటీ ఛైర్మన్ శేషగిరి, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ పద్మావతిదేవి, వ్యవసాయాధికారి ఉషారాణి పాల్గొన్నారు.

వేలేరుపాడు :కొత్త విధానాలతో రైతులు వ్యవసాయంలో సరికొత్త మార్పులు తీసుకురావాలని కొత్త ఆలోచనలు పంచుకుంటూ పంటల్లో అధిక దిగుబడులతో లాభసాటిగా వ్యవహరించాలని కూటమి నేతలు అన్నారు. మండలంలోని స్థానిక మేడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం వ్యవసాయ అధికారులు రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కూటమి నాయకులు చాపల శ్రీనివాస్, కొవ్వాల క్రాంతికుమార్, కుంజా లక్ష్మయ్య మాట్లాడుతూ రైతు పండించే ప్రతి పంట రాష్ట్రానికి ఆర్థిక వనరులన్నారు.

జీలుగుమిల్లి :రైతుల సంక్షేమం కోసమే రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఎంఇఒ కె.గంగాధర్ తెలిపారు. మండలంలోని కామయ్యపాలెం రైతు సేవా కేంద్రంలో వర్క్ షాపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అవలంభించే ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నీటి భద్రత, పంట నమోదు, డ్రోన్ల వినియోగంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

పోలవరం :మండలంలోని తొమ్మిది రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీకోసం పేరుతో రైతులతో విస్తృత వర్క్షాపులు నిర్వహించారు. పోలవరం రైతు సేవా కేంద్రం-1లో జరిగిన ప్రత్యేక సమావేశానికి రాష్ట్ర ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, కృష్ణారావుపేట సొసైటీ అధ్యక్షుడు కొణతాల ప్రసాద్, జనసేన మండల కన్వీనర్ గునపర్తి చిన్ని, కొత్తూరు చెరువు ట్యాంకు ప్రెసిడెంట్ పాదం ప్రసాద్, జనసేన టౌన్ ప్రెసిడెంట్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.రాంబాబు, సొసైటీ సెక్రటరీ దుర్గాప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది సురేష్, రమ్య, పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం :లక్కవరంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పవన్కుమార్ మాట్లాడారు. లక్కవరం గ్రామ రైతు సేవా కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ వైద్యులు భీమేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు, కూటమి నాయకులు, రైతులు హాజరయ్యారు.

నియోజకవర్గ అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు నియోజకవర్గ అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజలకు కనబడే విధంగా అమలు చేస్తున్నామని ఎంఎల్ఎ బడేటి చంటి చెప్పారు. రహదారుల అభివృద్ధిపై మొదటి నుంచే ప్రత్యేక దృష్టి పెట్టిన తాము, అవసరమైతే నేరుగా శాఖా మంత్రుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారాలు సాధిస్తున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన డిఆర్సి సమావేశంలో వంగాయగూడెం- పెదపాడు ప్రధాన రహదారి దయనీయ పరిస్థితిని ప్రస్తావించిన ఎంఎల్ఎ, ఏలూరు వైపు నుంచి రహదారి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించిన విషయం తెలిసిందే. ఆ దిశగా ఆమోదం వచ్చిన వెంటనే పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. బుధవారం వంగాయగూడెం సెంటర్ నుంచి నియోజకవర్గ సరిహద్దు వరకు జరుగుతున్న 2.3 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని ఎంఎల్ఎ పర్యవేక్షించారు. ఇందులో 1.6 కిలోమీటర్ల బిటి రోడ్డు, 700 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం కానుంది. రూ.మూడు కోట్ల వ్యయంతో జరుగుతున్న ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్కు ఆయన సూచించారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - ముదినేపల్లి

ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా కృషి చేయాలని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు దృష్టి సారించి మెరుగైన సేవలందించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగాలని, రైతలెవ్వరూ ఇబ్బంది పడకుండా చూడాలని ఎఒ వేణుమాధవ్ను ఆదేశించారు. పంచాయతీల్లో వీధిదీపాలు సక్రమంగా వెలిగేలాగా చూడాలన్నారు. ఎంఇఒతో మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ముదినేపల్లి మండలం మొదటి స్థానంలో ఉండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. తూర్పుపాకల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో మొంథా తుపాను కారణంగా వృక్షం పాఠశాలపై పడడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇటీవల తాను పరిశీలించి పక్కనే ఉన్న కమ్యూనిటీ హాలుకు మండల పరిషత్ నిధులతో మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు ఈడే వెంకటేశరమ్మ, ఎంపిడిఒ వై.రామకృష్ణ, ఎఒ రమణరావు, డిప్యూటీ ఎంపిడిఒ అశోక్, జిఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపిడిఒ విజయ్భాస్కర్, మండల పరిషత్ కో- ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి సత్యనారాయణ

వంటశాల ఆవరణ ఇంత అపరిశుభ్రమా?

ఎంపిపి అసహనం

ప్రజాశక్తి -ముదినేపల్లి

ముదినేపల్లి హైస్కూల్లో వంటశాల ఆవరణలు అపరిశుభ్రంగా ఉండడంపై ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.విజయకుమార్పై అసహనం వ్యక్తం చేశారు. ముదినేపల్లి ఎంపిపి సత్యనారాయణ హైస్కూల్లో వంటశాలను బుధవారం పరిశీలించారు. ముదినేపల్లి హైస్కూల్లో వంటశాల ఆవరణలో నీటి నిల్వలు, గంజి, అన్న మెతుకులు ఉండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నీరు వెళ్లే ఏర్పాట్లు చేయాలని, పరిసరాలు శుభ్రంగా ఉండాలని, ఆవరణలోనూ నీరు నిల్వడంతో పాటు బురదమయంగా ఉండడంపై ఎంపిపి అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు.

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ముసునూరులో...

ప్రజాశక్తి - పెదవేగి

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా పెదవేగి మండలం విజయరాయి గ్రామ పరిధి ప్రకాష్నగర్లోని డి.సాలెస్ విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ శాంతి, పెదవేగి ఎఎస్ఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కామవరపుకోట : స్థానిక మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ డి.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. అనంతరం హెచ్ఎం స్వర్ణలత పిల్లలతో కేక్ కట్ చేసి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ చిన్నం ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, బి.నరేష్ పాల్గొన్నారు.

ముసునూరు :ప్రత్యేక అవసరాల పిల్లలు తమకున్న లోపం మరిచి చదువులో మంచి విజ్ఞానం సంపాదించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డిప్యూటీ ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని రమణక్కపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాల బాల, బాలికలకు పలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండా దుర్గాభవాని, ఐఇఆర్టియు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, జె.నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం :పట్టణ నాలుగో వార్డు ఇందిరానగర్ కాలనీలోని ఎంపిపి పాఠశాల ప్రాంగణంలో భవిత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులు రజని, చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పిటిసి పోల్నాటి బాబ్జి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

చింతలపూడి :సమాజ అభివృద్ధిలో విభిన్న ప్రతిభావంతులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్కుమార్ అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం చేయూత అందిస్తుందని, దీంతో అవకాశాలు అందిపుచ్చుకోగలుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

టి.నరసాపురం :స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇఒలు టి.రామ్మూర్తి, ఎస్.కళ్యాణి మాట్లాడుతూ వికలాంగులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందించారు.

ముదినేపల్లి : ముదినేపల్లి జెడ్పి హైస్కూల్ ఆవరణలోని భవిత భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి సత్యనారాయణ తన సొంత ఖర్చులతో రూ.50 వేలతో భవితలో పరికరాలను ఉచితంగా అందించారు. పిల్లల ఇబ్బంది దృష్ట్యా వాటర్ కూలర్ను బహుకరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు, ఎస్టియు మండలాధ్యక్షులు పుట్టి గణేష్ బాబు ఏర్పాటుచేసిన విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కలిదిండి :స్థానిక భవిత వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒ శ్రీనివాస్ పాల్గొన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఛైర్మన్ స్వర్ణకుమారి, ప్రత్యేక ఉపాధ్యాయులు కె.సూర్య కుమారి, బి.నాగ రాజు, ఎస్.గోపా లక్ష్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA

O.S.No.86/2018

Between:
Anupoju Satyanarayana ...Plaintiff
and
Mathurthi Ratna Kumari & others ...Defendants
To: Defendants:
8) Mathurthi Satish, S/o. Vara Prasad (Late), Marteru Village, Tanuku Mandal, West Godavari District.
11) Edurubathi Nagamani @ Nagu, W/o. Venkateswara Rao, House wife, Bhimavaram Town, West Godavari District.
12) Gorse Ammaji, W/o. Rambabu, House wife, Palangi, Tanuku Mandal, West Godavari District.

పై నెంబరు దావాలో 8, 11, 12వ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.08-12-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

T.V. నరసింహారావు
అడ్వకేట్, కొత్తపేట, సెల్: 984908395

పాస్పోర్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, కొబ్బరితోట, డోర్నెం.12-2-141/2, కాపురస్తులు ఆకుల శ్రీను, S/o.పైడియ్య అను నాకు Passport No.X0760231 Issued by Passport Office, Visakhapatnam. అను నెంబరు గల ఒరిజినల్ పాస్పోర్టు కలదు. ది.23-11-2025 తేదీన మా ఇంటి వద్ద నుండి మెయిన్ బజార్ తాడేపల్లిగూడెం వద్ద గల జిరాక్స్ సెంటర్కు జిరాక్స్ తీయించు నిమిత్తం వెళ్ళుచుండగా దారి మార్గము మధ్యలో ఒరిజినల్ పాస్పోర్టు ఉన్న కవరు జారీ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

ఆకుల శ్రీను, S/o.పైడియ్య, డోర్నెం.12-2-141/2, కొబ్బరితోట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు : నంద్యాల

O.S. No: 95/2021

కెనరా బ్యాంక్ (ఈ-సిండికేట్ బ్యాంక్), ఆర్.యస్.రోడ్ బ్రాంచ్ మేనేజర్, నంద్యాల. ...వాది
మరియు
1. M/s. Royal Enterprises
బిన్నీ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, నూనెపల్లి, నంద్యాల
2. యస్.కే. మొహమ్మద్ మౌలాలి
తండ్రి హుస్సేన్ సాహెబ్, ఇంటి నెం.5-27, వేలంపేట, రామాలయం దగ్గర, చింతలపూడి మండలం, ఎర్రగుంటపల్లి, వెస్ట్ గోదావరి జిల్లా- 534 460.
...ప్రతివాదులు

పైన తెలిపిన వాదికి రావలసిన బాకీ మొత్తం రాగోరి నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో పైన తెలిపిన ప్రతివాదులు పైన ఒక దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపించినా అవి తీసుకోవడానికి మీరు అందుబాటులో లేనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాదులు అయిన మీకు సమన్లు జారీ చేయడమైనది. కావున ప్రతివాదులు అయిన మీరు 18-12-2025 తారీఖున ఉదయం 10:30 గం.. కాలములో పైన తెలిపిన కోర్టులో స్వయంగా కానీ ఒకీలు ద్వారా కాని హాజరు అయి ఏవేని ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోనవలయును. అట్లు లేని యెడల మీ పరోక్షమున దావాను తీర్మానించబడునని ఇందు మూలంగా తెలుయజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా :18-12-2025

ఇట్లు
యస్. శ్రీనివాసులు బాబు,
వాదిపరం అడ్వకేట్,
నంద్యాల.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం వారి కోర్టులో

I.A.179/2024 in O.S.92/2009

Between:
కుంచె భరత్ సింహ ...పిటీషనర్
And
కుంచె దీపికసింహ్ వగైరా ...రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషను గ్రంథములో 9th రెస్పాండెంట్ అయిన మరిడి హరీష్ చౌదరి, S/o.వరప్రసాద్, Male, Age 42 Yrs, Business, Plat No.302, రవిప్లాజా, రామచంద్రరావుపేట, ఏలూరు జిల్లా అను మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిపర్యాయములు నోటీసు పంపించినను మీరు తీసుకొనక తప్పించుకుని తిరుగుతున్నారు. పై నెంబరు పిటీషను ది.17-12-2025 తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ ది.17-12-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా సదరు పిటీషను తీర్మానము జరుగునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

తాడూరి లీలామాధవ్, అడ్వకేట్
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది.3-12-2025 సెల్: 9346409563

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం వారి కోర్టులో

I.A.180/2024 in O.S.92/2009

Between:
కుంచె భరత్ సింహ ...పిటీషనర్
And
కుంచె దీపికసింహ్ వగైరా ...రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషను గ్రంథములో 9th రెస్పాండెంట్ అయిన మరిడి హరీష్ చౌదరి, S/o.వరప్రసాద్, Male, Age 42 Yrs, Business, Plat No.302, రవిప్లాజా, రామచంద్రరావుపేట, ఏలూరు జిల్లా అను మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిపర్యాయములు నోటీసు పంపించినను మీరు తీసుకొనక తప్పించుకుని తిరుగుతున్నారు. పై నెంబరు పిటీషను ది.17-12-2025 తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ ది.17-12-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగా సదరు పిటీషను తీర్మానము జరుగునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

తాడూరి లీలామాధవ్, అడ్వకేట్
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది.3-12-2025 సెల్: 9346409563

మహారాజశ్రీ 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తణుకు కోర్టులో

ఈ.పి.నెం.61/2022 ఇన్ ఓ యస్.నెం.436/2020

బిట్వీన్ :
పడాల శ్రీనివాసరెడ్డి ...డిహెచ్ఆర్
మరియు
షేక్ సుభాన్ సాహెబ్ అనే సుభాన్ ...జెడిఆర్
తండ్రి : షేక్ యూసఫ్ సాహెబ్, డోర్నెం.2-131, పంచాయితీ ఆఫీస్ వెనుక, సిద్ధాంతం - 534326, పెనుగొండ మండలం, ప.గో.జిల్లా,
తణుకు 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు

డిహెచ్ఆర్ తరపున దాఖలు చేసిన ప్రకటన

ది.09-05-2022 గల డిక్రీ బాకీ మీ ఆస్తి (సిద్ధాంతంలో 416 చ.గ.ల స్థలం, అందులో డోర్నెం.2-131, 2-132రు గల ఇళ్ల నందు మీ సగ భాగం) జప్తు, దర్మిలా వేలం వేసి వసూలు చేయుటకు ఈపి దాఖలు చేయగా మీకు వేలం నోటీసులు అమలు జరుగనందున, శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు సేల్ నోటీసు ఆర్డర్ వేసినారు. కావున ది.11-12-2025 ఉదయం 10.30 గం.లకు మీరు పైకోర్ట్ ఎదుట హాజరు కాని ఎడల మీ పరోక్షమునందు ఈపి తీర్మానం జరుగునని తెలియజేయడమైనది.

గోటేటి భాస్కరమూర్తి,
గోటేటి సత్యవెంకట వరప్రసాద్,
తణుకు అడ్వకేట్స్,
ది.01-12-2025 తణుకు, ప.గో.జిల్లా.